కథ

# గుణపాఠం

అది యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్. ఎదురుగా కృత్రి ుంగా నిర్మించబడిన సన్నని పొడవాటి నీటికొలను. అందులో ఫౌంటెన్ నీటిని విరజిమ్ముతూ ఆహ్లాదాన్ని పంచి పెడుతూంది. కొలనుక ఇరువైపులా దట్టమైన పచ్చికతో, నీడను ఇచ్చే చెట్లతో, పూలమొక్కలతో ాలా అందంగా కన్నుల విందు చేస్తోంది గార్డెన్.

చెట్ల క్రింద విద్యార్థి విద్యార్థులు గ్రూపులు గ్రూపులుగా చేరి, వచ్చే ోయే వారిపైన తమ కామెంట్స్ విసురుతూ, జర్ పీరియడ్స్‌ని చాలా 'అర్థ'వంతంగా గడుపుతు ్నరు.

అప్పుడే ఒక రెడ్ కలర్ కారు రివ్వుమని దూసుకువచ్చి ఆగింది. అందు ో నుండి దివి నుండి భువికి దిగి వచ్చిన వతలాగా దిగింది కాలేజీ బ్యూటీ దే యాని.

రెడ్ కలర్ సారీ, ాకెట్టూ, నుదుట ఎర్రని బొట ్ ఆమె బంగారు రంగు మేని ఛా ను ద్విగుణీకృతం చేస్తున్నాయి. నల్లనైన చిక్కటి చక్కటి జడ మె పిరుదుల వరకూ వ్రేలాడుతూ చూపరులన ఆకట్టుకుంటోంది.

దేవయాని కారు దిగ నే ఆమె స్నేహితురాళ్ళ గ్యాంగు చుట్టుముట్టింద చుట్టుప్రక్కల నిలుచున్న వాళ్ళూ, కూ ్నవాళ్ళూ ఆమెను దర్శనం చేసుకుని, మ తమ తమ కార్యక్రమాల్లో మునిగారు.

''ఏంటే? ఇవాళ ఇం లేటయ్యింది?'' అని అడిగాడు స్నేహితురాళ్ళు

''ట్రాఫిక్ జామ్‌తో ంతగా లేటయ్యిందే... ఇక పదండి'' అంటూ ు రోజా కూర్చుండే స్పాట్‌కి బయల్దేరింది దేవ యాని.

ఈమె ఈ సంవత్సర ం ఎం.ఏ. చరిత్ర విభాగంలో విద్యార్థినిగా చేరిం . తండ్రి పెద్ద బిజినెస్ మాగ్నెట్. దాంతోపాటు ాత సంపాదించిన ఆస్తి పుష్కలంగా ఉండడంతో ఈమె హాయిగా రెండు చేతులా ఖర్చుపెడుతూ ర ఇష్టం వచ్చినప్పుడల్లా లేటెస్ట్ మోడల్ కారుని క ంటూ ఉంటుంది. దేవయాని క్లాసులకు అరుదు గా వెళ్తూ ఉంటుంది. ఎప్పుడూ పదిమంది స్నే తురాళ్ళను వెంట వేసుకుని తిరుగుతూ... అప్ప పప్పుడు తన వైపు ఆగి చూసిన మగ స్టూడెంట్ అతి చనువుగా పలకరించి, అతడి వెంట తన గ్యాంగ్‌తో సహా క్యాంటీన్‌కి వెళ్ళి సుష్టుగా టిఫిన్ చేసి పాపం బిల్లు కట్టిస్తుంది.

తన గ్యాంగ్‌తో బ ంలుదేరిన దేవయాని టక్కున ఆగిపోయింది.

''ఏమిటే? ఎందుకు ాగావ్?'' అంటూ అడిగింది గ్యాంగ్.

''అటు చూడండే...'' అని తమకు కొద్ది దూరంలో చెట్టుక్రింద ఏకాంతంగా కూర్చుని చదువుకుంటూన్న స్టూడెంట్‌ని చూపించింది దేవయాని.

''అతడు ఎం.ఏ. ఇంగ్లీష్ ఫస్ట్ ఇయర్. పేరు అరవింద్. కరీంనగర్ జిల్లా నుండి వచ్చాడు. పాటలు బాగా పాడతాడు. క్లెవర్ స్టూడెంట్ అని ప్రొఫెసర్లు మెచ్చుకుంటున్నారు. ఎవరి జోలికి వెళ్ళని వెరీగుడ్ స్టూడెంట్ అనీ మన స్టూడెంట్స్ చెప్పుకుంటున్నారు'' అని కళ్ళద్దాల కామాక్షి వివరాలు చెప్పేసింది.

''ఎవరి జోలికి వెళ్ళని - అంటే నీ ఉద్దేశ్యం- అమ్మాయిలతో కలిసి తిరగనివాడు అనా?'' అడిగింది దేవయాని.

''యా! యా!'' అంది కామాక్షి.

దేవయానికి మాత్రం లోలోపల మండిపోయింది. తాను క్లాసుకు వెళితే క్లాస్‌మేట్స్ పండగలా ఫీలవుతారు. ఇక క్లాసులో తాను కూర్చున్న చోటికి కావాలని వచ్చి ఏదో మాట్లాడి ఉబలాటం తీర్చుకుంటారు ప్రొఫెసర్లు. అట్లాంటి తనను ఇంత దగ్గరగా వచ్చిన తరువాత కూడా ఇతడు తలెత్తి చూడడం లేదంటే... హుం..ఇన్సల్ట్! గ్రేట్ ఇన్సల్ట్! అనుకుంటూ కాలిని నేలకు కొట్టింది.

''ఏమన్నావే కామాక్షీ! ఎవరి జోలికి వెళ్ళడా? ఇతడు నా వెంటపడి తిరిగేలా చేస్తానే..'' అని సవాల్ చేసింది దేవయాని ఉడికిపోతూ.

''అమ్మో! అది నీకు అసాధ్యమే! ఎందుకంటే... ఈమధ్యే వాళ్ళ క్లాస్‌మేట్ మంజరీరావు ఇతడి దగ్గరకు వెళ్ళి తాను మినిస్టర్ కూతురిననీ, కనుక తనకు నోట్స్ రాసి పెట్టమనీ అడిగిందట. అందుకు ఇతగాడు తానేమీ వాళ్ళింట్లో పనిచేసే నౌకరుని కాననీ, లెఫ్ట్ రైట్ తీసుకున్నాడట'' అని కామాక్షి తన కళ్ళని చక్రాల్లా తిప్పుతూ చెప్పింది.

దేవయాని ''హుం.. ఆపవే!'' అని కా మాటల్ని లెక్కచేయకుండా ''ఎంతటి కొ తిరిగిన వాడైనా- నా చూపులకు లొంగిపో సలాం చేసి నా అందానికి గులాం కావాల్ చూడండే! నేను ఇతణ్ణి మూడు రోజుల్లో మ చెరువుల నీళ్ళు త్రాగిస్తానే'' అని చిటికెలు వే ఛాలెంజ్ విసిరింది. అప్పుడే తన గ్యాంగ్‌లోని ల్లాంటి యువతుల్ని తీసుకుని బయల్దేరింది.

''హలో అరవింద్‌గారూ!'' అంటూ పలకరించింది దేవయాని.

అరవింద్ తలెత్తి చూసి- ''ఓ... హలో! మీరా!'' అని ''కూర్చోండి'' అంటూ అతిథి మర్యాద చేశాడు. దేవయాని అండ్ ఫ్రెండ్స్ కూర్చున్నారు.

''ఊఁ! ఏంటిలా వచ్చారు? మీలో ఎవరైనా ఎలక్షన్సులో పోటీ చేస్తున్నారా? అయినా మన కాలేజీ ఎలక్షన్స్ జరిగి రెండు నెలలు గడిచాయి కదా?'' అన్నాడు అరవింద్.

దేవయాని ఫ్రెండ్సు వైపు చూసింది ఏం మాట్లాడాలో తోచక. అప్పుడు రమణి అందుకుని- ''అబ్బే! అదేం లేదండీ! మేమెందుకు వచ్చామంటే- మొన్న మన కాలేజీలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ పోటీలలో మీరు చాలా బాగా పాడారు. అందుకు కంగ్రాట్స్ చెప్పాలని వచ్చాం'' అని అబద్ధమాడేసింది.

''ఆ! అవును... అవును'' అని దేవయాని శృతి కలిపింది.

''మరి అందులో నాకు ప్రయిజ్ రాలేదు కదా?'' అన్నాడు అరవింద్.


''ప్రయిజ్ రాకపోతే ఏంటీ... ఆ పాట మాకు బాగా నచ్చింది'' అని ఇందుమతి కోటింగ్ ఇచ్చింది.

''మీరు పాడిన 'చౌద్‌వీ కా చాంద్ హో' రియల్లీ సూపర్బ్'' అంటూ సరళ రెచ్చిపోయి పొగిడేసింది.

''మీ కంగ్రాట్స్‌కి నా థాంక్స్. అయితే నేను మొన్న 'తుమ్ అగర్ సాథ్ దేనే కా వాదా కరో' అని 'హమ్‌రాజ్' సినిమాలోని పాట పాడాను'' అని చెప్పాడు కూల్‌గా అరవింద్.

దేవయాని అండ్ ఫ్రెండ్స్ ముఖాలు వాడిపోయాయి. రమణి, ఇందుమతి, సరళలు దేవయానిని వదిలిపెట్టి జారుకున్నారు.

''సారీ! అరవింద్‌గారూ! మొన్న మీరు బాగా పాడారనీ, వాళ్ళు కంగ్రాట్స్ చెప్పి వద్దామంటే వాళ్ళ వెంట నేనూ వచ్చాను. ఐ యామ్ వెరీ సారీ'' అంది దేవయాని స్నేహితురాళ్ళను మనసులో తిట్టుకుంటూ.



''ఇట్స్
ఓకే!'' అని మళ్ళీ పు కం
చదువుకోవడంలో మైపో
యాడు అరవింద్.

దేవయాని వెనక్కి రిగి వచ్చి ''ఛ... ఛ... ప్లాను త ంకిందులు చేశావు కదే...'' అ సరళను చీవాట్లు పెట్టింది.

''మేం పాట బాగా పాడారు అన్నాం... అంతటితో అయిపో యింది కదా..? మరి-నువ్వా పాట పేరు ఎందుకెత్తుకున్నావే?'' అని ఒంటికాలిపై లేచింది రమణి.

''సరే! అంతటితో ఆ ండి! రేపటి నుండి ఓ మూడు రోజులు మీ నా వెంట కనప డవద్దు. దూరంగా ఉండి మాత్రం చూస్తూ ఉండండి'' అని దేవయా హుకుం జారీ చేసింది.

★ ★ ★

అరవింద్ రోజూ మ ధ్యాహ్నం లంచ్ తరువాత ఆర్ట్స్ కాలేజీకి కుడివైపున న్న గుట్ట పైని 'మెయిన్ లైబ్రరీ'కి తప్పనిసరిగా వె తాడని తెలుసుకుని దేవ యాని తానూ వెళ్ళింది. క్‌లో నుండి బుక్ తీసు కుని అరవింద్‌కు కనబ ట్టు కొద్ది దూరంలో కూర్చుంది.

అనుకోకుండా తలెత్తి చూసిన అరవింద్ దేవ యానిని చూసి - ఈవి గారు దారి తప్పి వచ్చిన ట్లుగా ఉంది- అనుకున డు. మళ్ళీ చదువులో మునిగిపోయాడు.

పది పదిహేను నిముష లు గడిచాయి. ఎందుకో

అరవింద్ దృష్టి తన ప్రక్కన కూర్చుని ఉన్న స్టూడెంట్‌పై పడింది. వాడు పుస్తకం పట్టుకు న్నాడు. కానీ చూపులు మాత్రం దేవ యానిపైనే గిరి కీలు కొడుతు న్నాయి.

ముఖ్యంగా ఆమె నున్నటి మెడనూ, నడుమునూ వాడు తీక్ష ణంగా చూస్తున్నాడు. ఏమన్నా అంటే రభస అవుతుందని గమ్మున ఊరుకో వడం తప్ప అరవింద్ ఏమీ చేయలేకపో యాడు. నాలుగున్నరకు అరవింద్ లేచాడు. అతనితోపాటే దేవయానీ లేచింది. ''హలో! మీరూ లైబ్రరీకి వచ్చారా?'' అని పలకరించాడు అరవింద్.

''ఏం రాకూడదా?'' అంది దేవయాని నవ్వుతూ.

డా. రఘువర్మ

ఇద్దరూ ఇలా మాట్లాడుకోవడం చూసి అ వింద్ ప్రక్కన కూర్చుని ఉన్న స్టూడెంట్ మెల్లి జారుకున్నాడు. 'మెయిన్ లైబ్రరీ' నుండి ది వస్తూన్నప్పుడు అరవింద్ హఠాత్తుగా- ''మీరు మీ కట్టుకుని రాకండి! పంజాబీ డ్రెస్‌లో చం బాగుంటారు'' అన్నాడు.

దేవయానికి అర్థంకాక- ''ఏం? ఎందుకలా?'' అని ప్రశ్నించింది.

లైబ్రరీలో స్టూడెంట్- చీరా జాకెట్టు కప్పుతే ఆమె శరీర భాగాల్ని ఎలా చూసిం అరవింద్ వివరించాడు.

దేవయాని మౌనంగా తన కారున్న చోటికి వా ఆగి -''వస్తాను'' అం కారు డోర్ ఎక్కేసి గురుడు ట్రాక్ పడుతున్నా అని సం ఏమ కారు

ముందుకు పోనిచ్చిం

★ ★ ★

ఆ రోజు- సెకండ్ యడ్ తరువాత లీజర్ యడ్లే కావడం వల్ల- అర అలవాటు ప్రకారం చెట్టు నడిచాడు.

కానీ- అ అంతకు ముందు యాని వచ్చి కూర్చుంది. అరవింద్‌ని చూ ''హలో!'' అని పలకరించింది.

''ఏమిటీ... మీ గ్యాంగ్‌ని వదిలేశారా?''

అరవింద్ కూర్చుంటూ అడిగా ు.

''అవునండీ! రోజూ గ్యా గ్‌తో తిరుగుతూ ఆడరౌడీ అని పేరు ెచ్చు కున్నాను. ఇక నుండయినా ి ర్ధిగా చదువుకుందామనుకుంటున్నా రు'' అంది దేవయాని.

అరవింద్ నమ్మలేనట్లుగా ఆమె వైపు చూశాడు. దేవయాని అ ంింద్ కోరికను మన్నించినట్లుగా ఇవా చీర కట్టుకుని రాలేదు. గోల్డ్‌కలర్ ప జాబీ డ్రెస్ వేసుకుని వచ్చింది. భుజ ుపైన తెల్లని ఓణీని వేసుకుంది. ఆ రోజు తలంటు పోసుకుందేమో ల్లని చిక్కటి పొడవైన కురులను మె వెనుక రిబ్బనుతో ముడి వేసి ఇక అంతా స్వేచ్ఛగా ఒదిలేసింది. ఆమె చిరునవ్వు చిందిస్తుంటే నిజ జగదేక సుంద రిలా అనిపించింది అరవింద్‌కి.

''మీరు వనరాణిలా ున్నారండోయ్'' అన్నాడు అరవింద్.


''ఎందుకు?'' ప్రశ్నించిం దేవయాని.

''ఈ వనంలో కూర్చున్నా కదా..''

''థాంక్స్ ఫర్ ద కాంప్లిమెం ్స్''

అని దేవయాని అంటూ ే ఆమె బుగ్గలపై సిగ్గుల గులాబీలు పూచాయి.

అరవింద్ పుస్తకం తీశాడు. దేవయాని కూడా చదువుతున్నట్లు నటించసాగిం . పది నిముషాలు గడిచాయి. ఒక్కసారి గాలి రివ్వు మని వీచింది. అరవింద్ చేత్తో తలవెం




ుకలను వెనక్కు దువ్వుకుని రిలీఫ్‌గా ఒక్కసారి ుట్టూరా చూశాడు. అతని చూపు దేవయాని పై ఆగిపోయింది.

ర్వుమని ఇప్పుడు వీచిన గాలికి ఆమె భుజాల పై ండి వోణీ ప్రక్కకు జారింది. మెడకు ఆ వైపు ుండి ఈ వైపు నుండి రెండు పాయలుగా సాగి చ్చిన ముత్యాలహారం మళ్ళీ ఒక్కటిగా ఒదిగిపో ు మురిపెంగా ముద్దాడే ప్రదేశం అరవింద్‌ని కల ంపెట్టింది. అయినా తమాయించుకుని- ''ప్లీజ్ దేవయానిగారూ!'' అన్నాడు.

''ఏమిటి?'' అని తలెత్తి చూసింది దేవయా ి.

''అందరూ చూస్తారు!'' అన్నాడు.

దేవయాని తన వైపు చూసుకుని ''ఓ! సారీ!'' అని ఓణీని సవరించుకుని ''మీకు దివ్యదృష్టి ఉందన్నమాట. లేకపోతే ఒకవైపు చదువుకుంటూ ఇదంతా ఎలా గమనిస్తారు?'' అంది చిలిపిగా.

కానీ అరవింద్ గంభీరంగా చదువుకుంటూండటం చూసి, తాను పుస్తకం వైపు దృష్టి సారించింది దేవయాని.

మధ్యాహ్నం ఒంటిగంటకు దేవయాని- ''అరవింద్‌గారూ! మీరు 'చౌద్‌వీ కా చాంద్' పాట బాగా పాడతారని విన్నాను. పాడండి ప్లీజ్'' అని అడిగింది.

లోపల ఆకలి దంచేస్తున్నా ఈ కొత్త అభిమాని కోరిక మేరకు అరవింద్- ''చౌద్‌వీ కా చాంద్ హో యా ఆఫ్‌తాబ్ హో'' అంటూ మృదుమధురంగా పాడేశాడు.

దేవయాని ''ఫెంటాస్టిక్'' అంటూ చప్పట్లు కొట్టింది. చుట్టు ప్రక్కల చెట్ల క్రింది నుండి కూడా అభిమానుల చప్పట్లు విన్పించాయి.

''థాంక్స్ థాంక్స్'' అని లేచాడు అరవింద్.

దేవయాని కూడా లేచి- ''అరవింద్‌గారూ! నేను అప్పుడప్పుడు కవితలు రాస్తూంటాను. మీరు లిటరేచర్ స్టూడెంట్ కదా! నా కవితలు బాగా ఉన్నాయా లేదా కాస్త చూసి చెబుతారా?'' అని అడిగింది.

అరవింద్ కొద్దిసేపు ఆలోచించి ''సరే! తీసుకురండి చూద్దాం'' అన్నాడు.

★ ★ ★



## చిక్కుల్లో యుక్తా

**అందాల తార యుక్తాముఖి ఎక్కడున్నా సమస్యలే అంటున్నారంతా. 'పైసా' చిత్రం షూటింగ్ జరుగుతున్నప్పుడు నిర్మాతకీ, ఈమెకీ మధ్య కొన్ని అభిప్రాయభేదాలు చోటుచేసుకున్నాయి. ఇదిలా ఉంటే దినోమోరియా కొత్త చిత్రం కూడా ఈమెకి నిరాశనే మిగల్చనుంది. ఏమైందో ఏమో గానీ ఈ చిత్ర నిర్మాత, దర్శకుడికి మధ్య అగాథం ఏర్పడింది. ఈమెతో ఏ సినిమా తీయాలన్నా నిర్మాతలు భయపడుతున్నారు.**

అరవింద్ లంచ్ ముగించుకుని లైబ్రరీకి బయల్దేరాడు. దారిలోనే కారు దగ్గర నిలబడి ఉంది దేవయాని. ఇతడు కనబడగానే ''అరవింద్‌గారూ! ఇపుడు ఇంటికి వెళ్ళి కవితల్ని తెచ్చాను. ఎక్కడ చూస్తారు?'' అని అడిగింది.

''లైబ్రరీలో అయితే బాగుండదు- చెట్ల క్రిందే చూద్దాం పదండి'' అంటూ తన స్కూటర్ బయల్దేర దీశాడు.

అరవింద్ కూర్చుని ''ఊ! ఏవీ ఇవ్వండి ఆ క

్తలు'' అని అడిగాడు.

కవితల నోట్‌బుక్కు ని బ్యాగ్‌లోంచి తీసి ఇచ్చింది దేవయాని. మొ ం ఎన్ని ఉన్నాయో తిర గేసి చూశాడు. సుమ రు యాభై కవితలు ఉన్నాయి. అవి నిజంగా ఆమె రాసినవే. కాకపోతే అవి నేనూ కవితలు రాస్తా చ్- అని గొప్ప చెప్పడా నికి రాసినవి.

అరవింద్ వాటిని చ ‌డం ప్రారంభించాడు. మొదటి కవిత చదువుత నే జేబు తడుముకుని పెన్ను లేకపోవడంతో ''క ‌ పెన్ను ఇవ్వండి'' అని అడిగాడు.

''ఇదిగోండి'' అంట తన పెన్ను అందిస్తూ కావాలని దేవయాని తన ‌తి(వేళ్ళని తాకించింది. అరవింద్ అదేదీ పట్టించు ‌కుండా కరెక్షన్ చేస్తూ దేన్ని ఎలా కవితగా ‌ ‌చాలో, శీర్షిక ఎలా పెట్టాలో, కవితకు పదాల పొందిక ఎలా ఉండాలో వివరంగా చెబుతున్నాడు.

''ఊ! అలాగే?'' అం ‌ూ దేవయాని తనకు తెలియకుండానే ఆసక్తితో ‌ంటోంది.

''ఇక ఇవ్వాళ్టికి ఆపేద్దా . ఎందుకంటే- ఇవాళ సాయంత్రం ఆరు గంట కు 'రవీంద్రభారతి'లో మా ఫ్రెండు చెల్లెలు డ్యా ‌ ప్రోగ్రాం ఉంది. నేను వెళ్ళాలి'' అంటూ లేచా - అరవింద్.

''ఓకే! థాంక్సండీ'' ‌ని దేవయాని తానూ లేచి కుడిచేతిని చాపి అరవింద్‌కి షేక్‌హాండ్ ఇచ్చింది.

''హవ్వ! ఇది అతణ్ణి ‌ుట్టలో పడేసుకుంది. ఇక వీడు కూడా చెట్లా ‌ట్టలూ పట్టుకుని తిర గాల్సిందే'' అనే కామెం ‌్ అరవింద్ చెవిలోకి సోకింది.

★ ★ ★

'రవీంద్రభారతి'లో ప్రోగ్రాం ఇంకా ప్రారంభం కాలేదు. అరవి ‌ద్ తాను ప్రోగ్రాంకి వచ్చానని తెలి ‌యజెప్ప డానికి అతడి ఫ్రెండునీ, ‌ఫ్రెండు చెల్లెల్నీ కలిసి, ఆడియ ‌్స్‌లోకి వచ్చి సీటు కోసం వె ‌తుకుతు న్నాడు.

''హలో! అరవింద్!''

పిలుపు వినవచ్చిన వైపు అరవింద్ చూశాడు.


దేవయాని! రెండో వరుసలో కూర్చుంది.

''ఇలా రండి!'' అంటూ తన ప్రక్క సీటు చూపించింది.

అరవింద్ కూర్చున్న తరువాత-

''మీరు పిలవకున్నా- మీరు వెళుతున్నాననగానే మీ ఫ్రెండు చెల్లెలు డ్యాన్స్ చూడడానికి వచ్చాను'' అని నవ్వుతూ అతని తప్పును సున్నితంగా ఎత్తి చూపింది.

''సారీ! మరచిపోయాను'' అని తన తప్పును ఒప్పుకున్నాడు అరవింద్.



## బిజీ టాబూ

**మాధుర్ భండార్కర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంటోంది టాబూ. చాందినీబార్ తరువాత ఆమె భండార్కర్‌ని వదలడం లేదు. ఆయన తీసే ప్రతి సినిమాలోనూ ఈమె నటిస్తుందా? అంటున్నారంతా. 'కథ బాగుంటే సైన్ చేస్తున్నాను. ఆయన సినిమాల్లో నటించడానికి నేనెంతో ఇంట్రెస్ట్ చూపిస్తున్నాను" రవీనాటాండన్‌తో కలిసి నటిస్తున్న సత్తా సినిమా త్వరలో పూర్తికానుంది. వాసు భగ్నానీ కొత్త చిత్రంలో అభిషేక్ బచ్చన్ సరసన నటించడానికి ఒప్పుకుంది.**

అక్కడ చుట్టుప్రక్కల కూర్చున్న వారందరూ ఆమె ప్రక్కన కూర్చున్నందుకు తనను అసూయగా చూడడం గమనించాడు అరవింద్.

డ్యాన్స్ ప్రోగ్రాం బాగా జరిగింది. ప్రోగ్రాం పూర్తి అయ్యేవరకు రాత్రి పది గంటలైంది. అరవింద్ ఫ్రెండు చెల్లెలు ''థాంక్స్ అన్నయ్యా'' అని తన ప్రోగ్రాంకు వచ్చి చూసినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అరవింద్ దేవయానిని ఆమెకు పరిచయం చేశాడు. అరవింద్ ఫ్రెండూ, చెల్లెలు వాళ్ళ తల్లిదండ్రులతో కలిసి కార్లో వెళ్ళిపోయారు.

బయటికి వస్తూన్నప్పుడు- దేవయాని ''మీరు భోంచేశారా?'' అని అడిగింది.

''లేదు. హాస్టల్లో చెప్పి వచ్చాను'' అని చెప్పాడు అరవింద్.

''హాస్టల్లో ఇప్పుడేం భోంచేస్తారు. చల్లారి పోయి ఉంటుంది. నాతో రండి'' అంటూ దేవయాని- అరవింద్ వద్దంటున్నా వినకుండా అరవింద్‌ని కార్లో ఎక్కించుకుని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కి తీసుకెళ్ళింది. అక్కడ వాళ్ళిద్దరూ భోంచేసారు.

''నన్ను బషీర్‌బాగ్‌లో దింపండి. నేను వెళ్తాను'' అన్నాడు అరవింద్.

''ఈ వేళప్పుడు కాంపస్‌కి సిటీబస్సులు ఫ్రీక్వెంట్‌గా ఉండవని నాకు తెలుసు'' అని దేవయాని తన కారును యూనివర్సిటీ వైపు పోనిచ్చింది. అరవింద్ ఉండే హాస్టల్ దగ్గర అతణ్ణి దింపేసి ''గుడ్‌నైట్'' చెప్పి- హైదరాబాదులో సంపన్నవర్గాలు నివసించే ప్రాంతాల్లో ఒకటైన జూబ్లీహిల్స్‌వైపు తన కారుని పరుగెత్తించింది దేవయాని.

హాస్టల్ ముందున్న గుడిసె కేంటీన్లో ఛాయ్ తాగుతూన్న స్టూడెంట్స్ కార్లోంచి దిగి వస్తూన్న అరవింద్‌ని ''నమస్తే అన్నా!'' అని పలకరించారు. వాళ్ళని దాటి ముందుకు రాగానే వెనక నుండి ''మంచి పిట్టనే పట్టాడురా వీడు'' అని ఓ కామెంట్ విసిరారు.

★ ★ ★

మరుసటి రోజు-

అరవింద్ రోజూలాగే ప్రొద్దుటి రెండు క్లాసులు అటెండ్ చేసి తరువాతవి లీజర్ పీరియడ్స్ అవడంతో చెట్టు క్రిందకు చేరుకున్నాడు. ఆరోజు దేవయాని వస్తుందేమోనని ఎదురుచూశాడు. రాకపోవడంతో చదువులో మునిగిపోయాడు.

మధ్యాహ్నం లంచ్ తరువాత కూడా లైబ్రరీకి వెళ్లకుండా దేవయాని తన కవితలని తెస్తుందేమోనని వెయిట్ చేశాడు.

దేవయాని ఆరోజు కావాలనే రాలేదు. అరవిం

ద్ని- దేవయాని ఆజ్ఞ ప్రకారం గమనిస్తున్న ఆమె గ్యాంగ్- ''నిజమే! మన దేవయాని చెప్పినట్టు గురుడు వలలో పడుతున్నాడే'' అని తృప్తిని వ్యక్తపరిచింది.

★ ★ ★

ఆ మరునాటి రోజు-

దేవయాని రెడ్ కలర్ పంజాబీ డ్రెస్, వైట్ కలర్ ఛోళీ వేసుకుని వచ్చింది. చెట్టు క్రిందకు చేరింది. అరవింద్ రాలేదు. నిన్న తాను రానందుకు అతడి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలని ఆత్రుతగా ఉంది ఆమెకు. మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఎదురుచూసింది. తనకోసం తలచుకుంటూ ప్రేమజ్వరంలో పడిపోయాడా ఏమిటీ అనుకుంది కూడా.

కాంటీన్లో టిఫిన్ చేసి మళ్లీ అదే చెట్టు క్రిందకు చేరుకుంది దేవయాని. అరవింద్ మామూలుగానే ఎటువంటి జ్వరం లేకుండా వచ్చాడు. అతడి ముఖంలో ఏ రియాక్షన్ కన్పించనందుకు దేవయాని మనసు చిన్నబోయింది.

''హలో! నిన్న నేను రానందుకు సారీ చెపుతున్నాను. నా ఒంట్లో నలతగా ఉంటే నా ఇంట్లోనే ఉండిపోయాను'' అంది దేవయాని అతని ముఖకవళికల్ని గమనిస్తూ. ఇప్పుడు మీ ఆరోగ్యమెలా ఉందని అడుగుతాడని ఆశించింది. అడగకపోవడంతో నిరాశపడింది.

''లక్కీన కవితల్ని చూసేద్దాం రండి'' అని అరవింద్ కూర్చుని పిలిచాడు.

''ఇవిగో'' అంటూ నోట్‌బుక్ తీసి ఇచ్చింది. తాను వేసుకున్న కొత్త పంజాబీ డ్రెస్ చూసి తనపై కామెంట్ చేస్తాడని ఊహించుకుంటోంది దేవయాని. కానీ అరవింద్ ఆమె వైపు చూడకుండానే మొన్నటిలాగే ఆమె కవితల్ని చకచకా చదువుతూ కరెక్షన్ చేస్తూ సూచనలిస్తున్నాడు.

నాలుగున్నర అయింది.

అరవింద్ కరెక్షన్ పూర్తిచేసి అకస్మాత్తుగా- ''ఇంతటితో మీ స్నేహితురాళ్లతో చేసిన ఛాలెంజ్ వ్యవధి అయిపోయిందనుకుంటాను'' అన్నాడు.

''ఏ ఛాలెంజ్?'' అని- అంతా ఇతనికెలా తెలిసిపోయిందని కంగారుపడ్డది దేవయాని.

''అదే మీరు నన్ను మీ వెంటపడి తిరిగేలా చేసుకుంటాననీ, మూడు రోజులలో మూడు చెరువుల నీళ్లు త్రాగిస్తాననీ మీ స్నేహితురాళ్లతో చేసిన ఛాలెంజ్'' అంటూ ఆమె కళ్లలోకి సూటిగా చూస్తూ పూర్తి చేశాడు.

ఆమె సూటిగా చూడలేక తన ముఖాన్ని ప్రక్కకు త్రిప్పుకుని ''నో... నో... అదేమీ లేదు. రియల్లీ ఐ లైక్ యువర్ సిన్సియారిటీ. ఐ వాంట్ యువర్ ఫ్రెండ్‌షిప్'' గబగబా అనేసింది.

''మీరు మీ ఇంటర్మీడియెట్ నుంచి ఇప్పటి వరకూ మీ అందంతో, కపట స్నేహంతో ఎంతో మందిని ఫూల్స్ చేశారట. ఇక మీరు ఫూల్ చేయబోయే నా నంబరు ఎంత?'' అంటూ అడిగాడు అరవింద్.

దేవయాని తల దించుకుంది.

అరవింద్- ''హలో! మై గర్ల్‌ఫ్రెండ్! ఇదంతా నాకెలా తెలిసిందని ఆశ్చర్యపోతున్నారా? మీకూ, మీ స్నేహితురాళ్లకూ టిఫిన్ చేయించి బిల్లులు కట్టి పశ్చాత్తాపపడిన వాళ్లలో నా క్లోజ్‌ఫ్రెండ్స్ ఉన్నారు. మీ వైపు చూసిన చిన్న పాపానికి మీరు వేసిన శిక్షను ఆ పేద విద్యార్థులు రోజూ తలచుకుంటూనే ఉన్నారు. ఇంతేగాకుండా మీలాంటి అందగత్తెల చుట్టూ మిమ్మల్ని అనుక్షణం కనిపెట్టుకుని ఉండే గూఢచారులుంటారు. వారు మీ మాజీ భగ్నప్రేమికులు కావచ్చు, మీ కడగంటి చూపుకోసం తపించే అమాయక జీవులూ కావచ్చు. వాళ్లే అసలు వాస్తవాలను వెల్లడి చేస్తుంటారు. వాళ్ల కామెంట్స్‌ని అర్థం చేసుకున్న వాళ్లు మీ ప్రేమలో పడరు. అర్థం చేసుకోనివాళ్లే మీలాంటి వాళ్ల ప్రేమలో పడుతుంటారు. పిచ్చివాళ్లవుతారు. నేను అర్థం చేసుకున్నాను కాబట్టే బతికాను'' అంటూ ఆగాడు అరవింద్.

దేవయాని కళ్లవెంబడి బొటబొటా నీళ్లు కారుతున్నాయి. అయినా ఆగలేదు అరవింద్-

''మిస్ దేవయానిగారూ! ఈ జీవితం పుష్పం లాంటిది. దానికి స్నేహం పరిమళం లాంటిది. కనుక నేనెప్పుడూ స్నేహానికే విలువ ఇస్తాను. స్నేహాన్ని పంచుతాను. ప్రేమ అనేది స్నేహమార్గంలో మజిలీ లాంటిది. కానీ చాలా మంది అదే సర్వస్వమనుకుని అది విఫలమైతే ఆత్మహత్యలు చేసుకుంటూంటారు.

కనుక దేవయానిగారూ! మీరు మూడు రోజులు- మూడు సంవత్సరాలు కలిసి తిరిగినా నేను మిమ్మల్ని ఐ లవ్ యూ అనను. ఎందుకంటే మీరేమిటో నాకు తెలిసింది గనక. మీ స్నేహితురాళ్లతో మీరు గెలిచారని చెప్పుకుంటారో, నా గురించి ఏమని చెప్పుకుంటారో అదంతా మీ ఇష్టం. నేను మాత్రం మిమ్మల్ని ఫ్రెండుగానే ట్రీట్ చేస్తాను. టాటా... బై... బై...'' అంటూ గంభీరంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

అరవింద్ చెప్పిన ఈ ఉపన్యాసం గుణపాఠమై, ఒక వాడి బాణమై దేవయాని గుండె లోలోతుల్లోకి చొచ్చుకుని పోతోంది. ✪

## షాకింగ్ ఊర్మి!

ఊహించని సంఘటనలు ఎదురైతే ఎవరైనా షాక్ అవుతారు. నటి ఊర్మిళకి కూడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. 'ప్యార్ తునే క్యా కియా' చిత్రంలో ఆమె నటనకు 'ఉత్తమ సంచలనతార'గా అవార్డు లభించింది. ఇలాంటి అవార్డు గురించి వినని ఊర్మిళ కాసేపు షాక్ అయింది అన్నట్టు ఈ అవార్డు కమిటీ జ్యూరీలో రాంగోపాల్‌వర్మ లేడండోయ్!

